కథ

# బావల రాజకీయం

సదానంద్ శారద

“రాంబాబూ..”

“....”

“రాంబాబూ..”

“ఏమిటి పిలిచినా పలకవ్! ...టీవీ మీద ఇంత ధ్యాసైతే ఎట్లా?”

“అరరె..టీవీ కట్టేస్తావేం?”.

“లేకపోతే మరేంటోయ్?..‘అతి సర్వత్రా వర్జయేత్’ అన్నారు. ఏదీ అతి మంచిది కాదు. మరీ ఇంత టీవీ దాసుడవైతే ఎట్లా?”

“ఏమన్నావ్ వీణా? టీవీ దాసుడివా? టీవీ ధ్యాసుడివా?”

“అతి ధ్యాసుడివై, దాసుడివైనావు– అందుకే పలకవ్!”

“సారీ వీణా..పిలిచావా!అస్సలు వినిపించ లేదు”.

“ఎలా వినిపిస్తుంది? ఇందాక చెప్పాగా!”

“ప్రోగ్రాం బావుంటేనూ!”

“ఏదీ మళ్ళీ అను..తెలుగు టీవీ ప్రోగ్రాం బాగుందా?! అసలు వాళ్ళకు తెలుగు వచ్చునా? ఆ యాంకర్లు తెలుగు అమ్మాయిలేనా?”

“కార్టూన్ ఫిలిం భలే బాగుందోయ్!”

“ఆదీ! అట్లా చెప్పు! కార్టూన్ ఫిలిం బాగుందా? మా బుజ్జి నాయనే”.

“ఇంతకీ నువ్వు మెచ్చుకుంటున్నావా? నొచ్చుకుంటున్నావా?”

“లే! చెంప మీద ఒక్కటిచ్చుకుంటున్నా”.

“అమ్మ బాబోయ్..ఏనిటి వీణా..ఇవ్వాళ మరీ అగ్రెసివ్‌గా వున్నావ్?”

“రోజు రోజుకు నువ్వు మరీ సోమరివైపోతున్నావ్ రాంబాబూ! నీ వరస నాకేం నచ్చడంలా”.

“అబ్బే..నేనిప్పుడేం చేశానని!”.

“ఇంటికొస్తే చాలు. నిద్ర..టీవీ...నిద్ర...టీవి.. ఇంకేం పట్టదు. ఓ ముచ్చటా లేదు. అచ్చటా లేదు. ఒక స్నేహితులను పలకరించడం లేదు. ఒక బంధువును చూసి రావడం లేదు. ఏనిటోయ్ ఇది! నీ తీరేం బాగో లేదు. టీవీ అమ్మేస్తానిలా అయితే!”

“ఓ మైగాడ్! నిజంగానే కోపం వచ్చేసినట్టుందే! నువ్వు చూడమన్నప్పుడు చూసి...మానమన్నప్పుడు మానేస్తాను వీణా! టీవీని ఏం చేయకు ప్లీజ్!”

“మీ చెల్లెళ్ళు ఇద్దరు సిటీలోనే వున్నారు కదా! ఒక ఆదివారం ఒకరింటికి..మరొక ఆదివారం మరొకరింటికి పోయి రాకూడదా? పోనీ వాళ్ళనైనా రమ్మని కబురు పెట్టావా?”

“ఓయస్! నువ్వు ఏం చెబితే అది చేయడం నాకు చాలా ఇష్టం వీణా...ఇప్పుడు చేతులు కట్టుకోనా? విప్పేయనా?”

“చాల్లే..అతి వినయం ధూర్త లక్షణమని...”

“నీతో ఏం మాట్లాడినా డేంజరే నోయ్”.

“అదిగో ఆ మాటే అనొద్దు. నువ్వు తీరుగా మాట్లాడితే నేనెందుకు తప్పు పడతాను? ఈ ఆదివారం మీ పెద్ద చెల్లెలి ఇంటికి వెళ్దామా? చిన్న చెల్లెలు ఇంటికి వెళ్దామా?”

“నువ్వే చెప్పు. నువ్వు చెప్పినట్టు వినడం నాకు చాలా ఇష్టం”.

“అదిగో మళ్ళీ...”

“నిజం వీణా..”

“ఉహు.”

“నీ మాటంటే వేదవాక్కు...ఉపనిషత్తు వాక్కు...”

“అతి తెలివిగా వాక్కు...ఈ ఆదివారం ఇద్దరు చెల్లెళ్ళ ఇంటికి పోయి వద్దాం. వచ్చే ఆదివారం నీ పుట్టిన రోజు దినం కదా? వాళ్ళని మనింటికి ఆహ్వానిద్దాం”.

“సరే వీణా! ఆటోలో వెళ్దామా? టాక్సీలో వెళ్దామా?”

“ఆ! విమానంలో వెళ్దాం”.

“ఇందులో కోపగించేదేం వుందబ్బా!!”

“నేను చెప్పింది సీరియస్‌గా పట్టించుకోవడం లేదు”.

“సీరియసే వీణా! వచ్చే ఆదివారం పెద్ద చెల్లెలు లలిత ఇంటికి, చిన్న చెల్లెలు మమత ఇంటికి వెళ్తున్నాం. సరేనా?”

“ఊ”.

* * *

‘వీణా!”

“..”

“వీణోయ్!”

“ఆ! ఏంటి?”

“నీ తీరు నాకు బొత్తిగా నచ్చలేదోయ్!”

“ఏ తీరు రాంబాబూ!”

“జోక్ కాదు. నిజం”.

“న్నిజమే..ఏ తీరు నచ్చలేదు?”

“మొన్న మా చెల్లెళ్ళను చూద్దాని వెళ్ళామా?”

“ఆ!”

“పెద్ద చెల్లెలు లలిత ఇంటికి ముదు వెళ్ళామా?”

“అవును”.

“పెద్ద బావ కూర్చోబెట్టి..కుశల ప్రశ్నలువేసి.. కలుపు గోలుగా మాట్లాడి ఇంటి విషయాలన్నీ మనకు చెప్పకొచ్చాడా...”

“ఊ”.

“నీ మొహంలో సంతోషం లే! పోగా ఆముదం తాగినట్టు ఆ పోజేమిటి?’

“హు! చెప్పు చూద్దాం! నేనట్లా ఎందుకున్నానో?”

“అదే అర్థం కావడంలా! అదే మచిన్న బావ ఇంటికి వెళ్ళామా? చిన్న బావ ిబుతున్నది విని చాలా సంతోషించావ్ అవున”

“వాళ్ళు చెప్పిందేనిటో నీకు గుర్తుందా?”

“ఎందుకు లేదు. గుర్తుందే ! నీ స్పందన చూసి ఆశ్చర్యపోతున్నా”.

“పెద్దన్నయ్యా గారు ఏం చెను?”

“మా చెల్లెలికి నెక్లెస్ కూ కొనబోతున్నా



అన్నాడు. ఫ్లాట్ కోసం బ్యాంక్‌లో డబ్బు కూడ వేదుతున్నా అన్నాడు. అది సంతోషించదగ్గ విషయమే కదా! వింటూ విచారంగా పెదవి విరుస్తావా? అంటే మా చెల్లెలి అదృష్టాన్ని చూసి నువ్వు అసూయపడ్డట్టే కదా?"

"ఉహూ! ప్రొసీడ్".

"అదే మా చిన్న చెల్లెలి ఇంటికి వెళ్ళామా! చిన్న బావ ఇబ్బందులన్నీ ఏకరువు పెట్టాడు. 'ఫ్లాట్‌కు ప్రయత్నం చేస్తున్నావా బావా?' అంటే 'డబ్బెక్కడిది?' అన్నాడు. 'వచ్చే జీతం రోజు ఖర్చులకు సరిపోవడం లేదు' అన్నాడు. ఆ మాటలు వింటూ నువ్వు సంతోషిస్తావా! మా చిన్న చెల్లెలి కష్టాలు చూస్తే నీకు ఆనందంగా వుందా? అసలు ఏమిటి నీ ఉద్దేశం?"

"ఓయి పిచ్చి రాంబాబూ! మీ బావల మాట ల్లోని రాజకీయం నీకు అర్థం కాలేదులే. నెక్లెస్ వేయిస్తున్నా... బ్యాంకులో డబ్బు దాస్తున్నా! అవి, అవి చేసే వాళ్ళు చెప్పరు. అవన్నీ రాజకీయ నాయకుల మాటల్లా కోతలని విచారించాను. ఇక చిన్న అన్నయ్య గారు ఇబ్బందిగా మొహం పెట్టి ఇబ్బందులన్నీ చెప్పుకొచ్చారే! అదంతా ఒట్టి నటన! త్వరలోనే మీ చెల్లెలికి నగలు చేయి స్తాడు, ఇల్లు కొంటాడు చూడు".

"అమ్మమ్మ...మా బావల మాటల్లో అంత రాజకీయం వుందా!!"

"ఆ! మరేమనుకున్నావ్ బుజ్జిబాబూ!"